News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :239 | ఖమ్మం | శనివారం, అక్టోబర్ 3, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా
# సెంట్రల్ కిచెన్లు



- ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ సీఎం సమక్షంలో ఒప్పందం
- దీనిలో భారంగా రూ. 9 కోట్ల విరాళాన్ని అందజేశాయి.
- కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నవంబర్ 30 నాటికి కిచెన్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకున్నాయి. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ నాగర్‌కర్నూల్‌లో కిచెన్ కోసం రూ.5.17 కోట్ల చెక్కు ఇచ్చింది. వికారాబాద్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం చైన్ ల్యాబ్స్ వివరాలు 2లో..

## వివక్ష లేని సమాజ నిర్మాణమే
# ప్రభుత్వ లక్ష్యం

- గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి
- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు



హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వివరాలు 2లో..



## జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళులర్పించిన ప్రధాని, ప్రముఖులు

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- సీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్ట్స్ ముంబై బృందం కూడా ఆందోళనలు



## ప్రజా పాలనకు గాంధీజీ
# ఆశయాలే కీలకం

- మహాత్ముడికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ మహాత్ముడి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్‌లో ఆయన సమాధికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.
- సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులు
- గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్

గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా బాపూజీకి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర ప్రదర్శనను గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. అనంతరం డిజిటల్ మ్యూజియాన్ని గవర్నర్‌తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్? గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో వివరాలు 2లో..



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

## నామమాత్రంగానే
# స్పందన

- కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షల దరఖాస్తులే
- సమయం దగ్గర పడుతున్నా పట్టింపు కరవు
- రాష్ట్రంలో సర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 73.39 లక్షల ఓట్లను తొలగించారు
- వీరంతా ఫారం-6 ద్వారా పెద్ద మొత్తంలో రిజిస్టర్ చేసుకుంటారని అధికారులు భావించినా ఇప్పటికీ 4.43 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.



హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో ఫిర్యాదులు, అభ్యంతరాలకు గడువు దగ్గర పడుతున్నా ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే కనిపిస్తోంది. వీటిలో ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6కు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని రాష్ట్ర ఎన్నికల అధికారులు అంచనాలు వేసినా, అవన్నీ తారుమారయ్యాయి. తెలంగాణలో సర్ సర్వేలో వివరాలు 2లో..

## హైదరాబాద్-విజయవాడ హైవేపై నిర్మాణ పనులు

# రహదారులపైనే సగం గడిచిపోతున్న 'లాంగ్ వీకెండ్'!

వారాంతపు రోజులు, వరుస సెలవులు వచ్చినప్పుడు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాల రద్దీ పెరగడంతో పాటు హైవేపై బ్లాక్‌స్పాట్లలో అండర్‌పాస్ వంతెనలు, సర్వీసు రోడ్ల నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యాదాద్రి-భువనగిరి జిల్లా దండుమల్కాపురం పరిధిలో గుంతలుగా మారిన టోల్ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా తారు వేస్తున్నారు. ఇక్కడ రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. శుక్రవారం గాంధీ జయంతి, శని, ఆదివారాలు సెలవు కావడంతో గురువారం సాయంత్రం నుంచే భాగ్యనగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. వాహనాలను సర్వీస్ రోడ్డు మీదుగా పంపించడం, వాహనాలు అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ తరచూ కిలోమీటర్ల పొడవున నిలిచిపోతుంది.

**కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**

హైదరాబాద్ - విజయవాడ హైవేపై గురువారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వరుసగా మూడు రోజులు సెలవుల నేపథ్యంలో ప్రజలు సొంతూళ్లకు ప్రయాణమవగా, హైవే వెంట రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట - కొయ్యలగూడెం మధ్య భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతంలో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నెమ్మదిగా ముందుకు కదిలింది.

**ఒకే రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు**



తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నేషనల్ హైవేపై తారు వేసే పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ ప్రయాణించే వాహనాలు హైదరాబాద్ వైపు ప్రయాణించే రోడ్డులోనే మళ్లించారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారింది. ఈ రహదారిపై రోజుకు దాదాపుగా 40 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ వైపు వెళ్లే రహదారిపై నిర్మాణ పనులు జరుగుతుండటంతో అటువైపు వెళ్లే 20 వేల వాహనాలను దారి మళ్లించడంతో రద్దీ ఏర్పడింది.

**వీలైనంత వేగంగా పరిష్కరించాలి**

హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పైనే తాత్కాలిక బారికేడ్లను ఏర్పాటు చేసి విజయవాడ వైపునకు కూడా ఎదురెదురుగా వాహనాలను నడిపిస్తున్నారు. ఈ రోడ్డు సరిపోకపోవడంతో తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు గంటన్నరకు పైగా సమయం పడుతోంది. చౌటుప్పల్ పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో ఇక్కడ సైతం ట్రాఫిక్ రద్దీ కొనసాగుతోంది. నిర్మాణ పనులు వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యను వీలైనంత వేగంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో ఆటో ఛార్జీలు పెంపు

# కనీస ఛార్జీ రూ.30, ఆపై కిలోమీటర్‌కు రూ.14

తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. సుమారు పన్నెండేళ్ల తర్వాత ఆటోచార్జీలు పెరిగాయి. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. అర్హత ఉన్న ప్రతి లగేజీ ప్యాకేజీకి ఛార్జీ 25 పైసల నుంచి 50 పైసలకు పెంచారు. గరిష్ఠ లగేజీ పరిమితి 100 కిలోలుగానే కొనసాగించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

అసలేం జరిగిందంటే

ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 23 నుంచి బంద చేయాలని రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గతంలో వెల్లడించింది. దీంతో ఆగస్టు 22వ తేదీన కార్మికులతో ప్రభుత్వం సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రభుత్వం తరపున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, అధికారులు చర్చల్లో పాల్గొన్నారు. ఆటో కార్మికుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేయనుందనే వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మంత్రి హామీతో బంద్ విరమించిన కార్మికులు, వారి ప్రతిపాదనలను రవాణా శాఖకు పంపారు. దీనిపై ఏర్పాటైన అధికారుల



కమిటీ ఛార్జీల పెంపుపై సెప్టెంబర్ నెలలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

**2014 తరువాతే మళ్లీ ఇప్పుడే**

కమిటీ నివేదిక ప్రకారం ఆటో చార్జీలను పెంచుతూ రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆటో చార్జీల పెంపుపై రవాణాశాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ జీవో విడుదల చేశారు. సవరించిన చార్జీల ప్రకారం... మీటర్ల రీసెట్టింగ్‌కు 3 నెలల గడువు ఇచ్చినట్లు రవాణాశాఖ స్పష్టం చేసింది. పెరిగిన ఇంధనం, వాహన నిర్వహణ, ఇన్సూరెన్స్, ఇతర నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు సముచిత ఆదాయం కల్పించడంతో పాటు ప్రయాణికులకు భారం కాకుండా ఛార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ వెల్లడించింది. 2014 తర్వాత తొలిసారిగా ఆటో ఛార్జీల సవరణ చేశారు. ఆటోవాలాలు, యూనియన్ల విజ్ఞప్తి మేరకు చార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ ప్రకటించింది.

## మందులపై ఇష్టారీతిన ఎమ్మార్పీ రేట్లు

# కొనలేక రోగులకు తప్పని ఇక్కట్లు

మెడికల్ షాప్ నిర్వాహకులు గరిష్ఠ చిల్లర ధర(ఎమ్మార్పీ)ను అడ్డం పెట్టుకొని మందులను ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారు. రోగుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని పావలా పైసల కన్నా తక్కువకు దొరికే మందులను కూడా రూపాయిగా ధర ముద్రించి రోగులకు కట్టబెడుతూ వారి క్యాష్? కౌంటర్లు నింపుకుంటున్నారు. ఇటీవల ఈ తరహా ఉదంతాలు రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఎమ్మార్పీపై నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా విక్రయిస్తూ పేదవాళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

**ఇటీవల వెలుగుచూసిన పలు ఘటనలివి**

వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధుడికి క్యాన్సర్ వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం అతన్ని హైదరాబాద్ తీసుకెళ్లారు. రోజువారీ మందుల కోసం నెలకు రూ.27 వేలు ఖర్చు అవుతున్నాయి. ఈ క్రమంలో ఓ మెడికల్ ఏజెన్సీని సంప్రదించగా అవే మందులు రూ.7 వేలకే లభించాయి. అయితే వారికి తెలిసిన ఓ మెడికల్ రిటైలర్ అవే మందులను కేవలం రూ.5 వేలకు కూడా అందించడం గమనార్హం.

వనపర్తి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా డాక్టర్ 15 రోజులపాటు మందులు వినియోగించాలని సూచించారు. అదే హాస్పిటల్? ఫార్మసీలో వైద్యుడు సూచించిన మాత్రలకు రూ.5 వేలు అవుతుందని చెప్పారు. కానీ వేరే కంపెనీ తయారు చేసిన అవే మందులు ఓ జెనరిక్ మందుల దుకాణంలో రూ.500కే లభించాయి.

**ఎక్కువ ధరలు ముద్రించి గోల్‌మాల్**

మందుల అమ్మకాలలో అధిక లాభాల కారణంగా ప్రైవేట్



హాస్పిటళ్లు, నర్సింగ్ హోమ్‌లు, పాలిక్లినిక్‌లు చాలా వరకు సొంత ఫార్మసీలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. పలు ఫార్మా కంపెనీలు మందుల ఎమ్మార్పీలను అధికంగా ముద్రించి వాటిని ఏజెన్సీలకు రాయితీపై సరఫరా చేస్తున్నాయి. ఆ తర్వాత ఈ ఏజెన్సీలు అవే మందులను ప్రైవేట్ ఆసుపత్రులకు తక్కువ ధరలకు అందిస్తాయి. అయితే ప్రైవేట్ ఆసుపత్రులు తమ సొంత మెడికల్? షాపుల్లో కొన్ని నిర్దిష్ట బ్రాండ్ల మందులను నిల్వ చేస్తాయి. ఈ బ్రాండ్లు బయట అంత తేలికగా లభించవు. దీంతో రోగులు మరో గత్యంతరం లేక అక్కడే ఔషధాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ హాస్పిటళ్లలోని డాక్టర్లు రాసిన మందుల గురించి తెలుసుకొని పలు ఫార్మసీల నిర్వాహకులు అవే మందులకు ప్రత్యామ్నాయ బ్రాండ్లను నిల్వ చేస్తున్నారు. వాటిని 10 నుంచి 15 శాతం వరకు రాయితీలను అందిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించిన మెడికల్? దుకాణంలో డిస్కౌంట్లు ఇవ్వకపోవడం, కంపెనీ వేరైనప్పటికీ మెడిసిన్? ఒకటేనని భావించి కొందరు బయటి దుకాణాల నుంచి కొనడానికి మొగ్గు చూపుతున్నారు. ఎమ్మార్పీ మీద ఎలాంటి నియంత్రణలూ లేకపోవడంతో మెడికల్ షాపుల యజమానులు జోరుగా వ్యాపారం చేస్తున్నారు.

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్లు

-మొదటిపేజీ తరువాయి

రూ.4 కోట్ల చెక్కును అందించింది. జున్నార్ సోలార్ సిస్టమ్స్ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు, చైన్? ల్యాబ్స్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి**

సెంట్రలైజ్డ్ కిచెన్లన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం తెలిపారు. విద్యార్థులు కిచెన్లను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, ఇది శాశ్వతంగా కొనసాగే కార్యక్రమం అయినందువల్ల అధికారులు అత్యంత జాగ్రత్త వహించాలని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నమోదు చేయాలని సీఎం రేవంత్? అధికారులకు సూచించారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

-మొదటిపేజీ తరువాయి

ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం ట్వీట్ చేశారు. గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 1157 చరకాలను గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ ప్రదర్శించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకటస్వామి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ హాజరయ్యారు. ?గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్?ను ప్రత్యేకంగా పరిశీలించారు.

**అసమానతలు లేని సమాజ నిర్మాణం**

సత్యాగ్రహ ఉద్యమం ద్వారా గాంధీ స్వాతంత్ర్యం సాధించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు లేని సమాజం నిర్మించాలని గాంధీ చెప్పారన్న ఆయన, 1924లో అస్పృశ్యతపై గాంధీ నిర్ణయం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని మార్చినట్లు తెలిపారు. హరిజన ఉద్ధరణ పేరుతో సమాజానికి దూరంగా ఉన్న జాతులను ఏకం చేశారని చెప్పారు. హిందూ-ముస్లిం భాయీభాయీ అని ఉద్యమంలోకి తీసుకువచ్చారని, జాతీయ ఉద్యమంతో బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. బాపూజీ ఉద్యమం గురించి తెలియని వారు దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గాంధీజీని తక్కువ చేసి చూడాలనే ఆలోచనను బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు గాంధీ భవన్‌లోనూ మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు కాంగ్రెస్? నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కేసీఆర్ నివాళులు**

జాతిపిత మహాత్మా గాంధీకి బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు. సహనంతో కూడిన ప్రజాస్వామిక పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే గాంధీజీ ఆశయమని అన్నారు. విద్వేషపూరిత పాలనా పద్ధతులను విడనాడి శాంతి సౌభ్రాతృత్వాలను నెలకొల్పడమే గాంధీజీకి మనం అందిం?చే ఘన నివాళి అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అనుసరించిన ప్రజాస్వామిక శాంతియుత పోరాట కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తనకు స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు. తెలంగాణ సాధన కోసం తాను ఒంటరిగా ముందడుగు వేసిన నాటి నుంచి నేటి వరకు ఎన్ని కష్టాలొచ్చినా స్థిత ప్రజ్ఞతతో అనుసరిస్తున్న కార్యాచరణలో గాంధీజీ స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్? తెలిపారు.

## వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంత ర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## నామమాత్రంగానే స్పందన

-మొదటిపేజీ తరువాయి

భాగంగా ఏఎస్‌డీడీ (మృతి చెందిన, చిరునామాలో సంబంధిత వ్యక్తులు లేకపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, డూప్లికేట్) వంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం 73.39 లక్షల మంది ఓట్లను తొలగించిన విషయం తెలిసిందే. ఆ ఓట్లలో చాలా వరకు ఎలాంటి విచారణ లేకుండా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చి, వారిని జాబితా నుంచి తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. రాజకీయ పార్టీలు కూడా ఓట్ల తొలగింపు అంశంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తం చేశాయి.

**క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నం**

ఇలాంటి పరిస్థితులు ఎదురైన నేపథ్యంలో మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు. అయితే ఓటర్ల జాబితా నుంచి తొలగిన వ్యక్తులంతా పెద్ద మొత్తంగా దరఖాస్తులు నమోదు చేసుకుంటారని ఎన్నికల అధికారులు భావించారు. కాగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నిజానికి ఈ నెల 7 వరకు మాత్రమే ఫారం- 6, 7, 8 దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. అయితే గాంధీ జయంతి, వారాంతం సెలవులు పోనూ మిగతా మూడు, నాలుగు రోజుల్లో భారీ ఎత్తున దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

**ఫారం-6కు 4.43 లక్షల దరఖాస్తులు**

దీనిలో ముఖ్యంగా ఫారం-6కు గురువారం వరకు 4.43 లక్షల దరఖాస్తులు అందాయి. వాస్తవానికి ఫారం- 6 నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అంచనా వేశాయి. అయితే ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు నమోదు కాలేదు. ఎన్నికల అధికారులు ఫారం-6 పత్రాలను అందుబాటులో ఉంచకపోడవం కూడా దీనికి కారణమని ఆరోపణలు వస్తున్నాయి. బీఎల్‌వోల వద్దకు వెళ్లి ఫారం-6 పత్రాలు అడిగితే తమ వద్ద లేవంటూ వారు సమాధానం ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులో ఇబ్బందులు తలెత్తుతుండటంతో అనేక మంది కొత్తగా ఓటరు నమోదుకు ఆసక్తి చూపడం లేదని రాష్ట్రంలోని పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఫారం-7 ద్వారా 28,753 దరఖాస్తులు అందాయి. ముసాయిదా జాబితాలో ఉన్న ఏ ఓటరు మీదనైనా అనుమానం ఉంటే తొలగించేందుకు ఫారం-7 ద్వారా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్నికల అధికారులు ఫారం- 8 ద్వారా 3.35 లక్షల దరఖాస్తులు అందుకున్నారు. పేరులో సవరణ, చిరునామాలో మార్పులు వంటి వాటికి ఈ పత్రం ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**గడువు పొడిగించే ఉద్దేశం లేదు**

సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సర్? నోటీసులు అందిన వారి వద్దకే బీఎల్‌వోలు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. నోటీసులు అందిన కుటుంబసభ్యులు అందరూ ఉండాల్సిన అవసరం లేదని, ఒకరు వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈసీ ఈ మార్పులు చేసిందని చెప్పారు.

# ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**అక్టోబర్ 2 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా పతినిధి:**దుర్గం మురళి కొత్తగూడ మండలం లోని జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కొత్తగూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్ గారి ఆధ్వర్యంలో జరిగింది.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ రూపుసింగ్ మాట్లాడుతూ...
విదేశ స్వాతంత్ర్య పోరాటంలో సత్యం, అహింస అనే ఆయుధాలతో ఆంగ్లేయులను తరిమికొట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. "జై జవాన్ – జై కిసాన్" నినాదంతో దేశానికి దిశానిర్దేశం చేసిన నిరాడంబర నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని గుర్తుచేశారు. వారి త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి మార్గంలోనే పయనిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, గుంజేడు ట్రస్ట్ బోర్డు చైర్మన్ బుర్కా నరేందర్, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్రావు, జిల్లా ర్ సెల్ ప్రధాన కార్యదర్శి బోడ ఈర్య,
ఓబీసీ జిల్లా నాయకులు వల్లెపు రంజిత్, కి సెల్ మండల అధ్యక్షులు వజ్జ బాలరాజు,యూత్ అధ్యక్షులు చొప్పరి కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన లక్ష్మి నారాయణ, మాజీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ హలవత్ సురేష్,ూజ సెల్ మండల అధ్యక్షులు ఐత అనిల్ ఓబీసీ అధ్యక్షులు నోముల ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి యాదగిరి కిరణ్,నాలి బాలకృష్ణ, సతీష్ పాకాల స్వామి,
మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళి

సత్యం.. అహింసే గాంధీజీ చూపిన మార్గం ఎంపీడీవో



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు అక్టోబర్ 02 2026:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఏన్కూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యశ్రీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తుచేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.దేశ ప్రజల ఐక్యత కోసం గాంధీజీ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏన్కూర్ ప్రెస్ క్లబ్ నిర్వాహకులు, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## తపస్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుక



**అక్టోబర్ 02 సీ కే న్యూస్ చేగుంట:**తపస్ చేగుంట మండల శాఖ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్సు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్ర వహించాడు అని, మొదట రైల్వే మంత్రిగా, హోంమంత్రిగా, భారతదేశానికి రెండవ ప్రధానమంత్రిగా పనిచేసే భారతదేశానికి సేవలందించారని, అతను 1965 ఇండో–పాకిస్థాన్ యుద్ధ కాలంలో దేశాన్ని నడిపించిన గొప్ప వ్యక్తి అని, అతని నినాదం "జై జవాన్ జై కిసాన్", యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి తెచ్చి, ప్రజల హృదయాలలో గుర్తుండిపోయిన వ్యక్తి అని, దేశాన్ని రక్షించడానికి జవాన్ ఎంత ముఖ్యమో, భారతదేశానికి అన్నం పెట్టడానికి రైతు అంత ముఖ్యమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ జిల్లా నాయకులు పూల బోయిన దేవానంద్,సుమతి, పట్లూరి యాదగిరి, రమేశ్ పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు చల్లా రామకృష్ణ, బాలు, సి అర్ పి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి సంరక్షణపై అవగాహన ర్యాలీ



**అక్టోబర్ 2 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి: మురళి :**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలను పురస్కరించుకుని కొత్తగూడ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగగా, వన్యప్రాణులు, అడవుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అడవులు, వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. వన్యప్రాణుల సహజ ఆవాసాలను కాపాడటం, అక్రమ వేటను అరికట్టడం, అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.వన్యప్రాణులకు హాని కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, అడవుల్లో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వన్యప్రాణుల సంరక్షణలో అటవీ శాఖతో కలిసి స్థానిక ప్రజలు బాధ్యతాయుతంగా ముందుకు రావాలని కోరారు.

## గాంధీజీ,లాల్ బహదూర్ శాస్త్రి చూపిన మార్గంలో నడుద్దాం...



- గాంధీజీ ం లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా విగ్రహాలకు నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి మరియు భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పార్టీ శ్రేణులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు....
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
సహనంతో శాంతియుత పంథా ద్వారా మాత్రమే గమ్యాన్ని చేరుకోగలం. ప్రపంచానికే గాంధీజీ కార్యాచరణ అనుసరణీయమన్నారు. పరాయి పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం గాంధీజీ అనుసరించిన శాంతియుత పోరాట పంథా,ప్రపంచ ప్రజాస్వామిక ఉద్యమాలకు,స్వయంపాలనకు మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు...సబ్బండ వర్గాలు, సకలజనులు అభివృద్ధి చెంది,గ్రామ స్వరాజ్యం ఫరిఢవిల్లేలా పదేండ్ల బీఆర్ఎస్ పాలన సాధించిన ప్రగతి వెనుక గాంధీజీ ఆదర్శాలున్నాయన్నారు.వారు దేశానికందించిన సేవలను,చేసిన త్యాగాలను స్మరించు కున్నారు....
స్వాతంత్ర్య సమరయోధుడు, నిరాడంబరుడు,జై జవాన్ – జై కిసాన్ నినాదకర్త, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న.. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా స్మరించుకున్నారు....ఆయన నిరాడంబరతకు ప్రతీక,దేశభక్తి, నిజాయితీకి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ' అని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు చిత్తరి మంజుల రాణి కిరణ్,కమ్మరి సునీత రాము,లత రామకృష్ణ,పులిపాటి వెంకటేష్, చంటన్న,చీ= జగదీష్,దుబన్న,గువ్వల గోపాల్, నరసింహులు,మోహన్ యాదవ్,కోటేష్,యూసఫ్,లక్ష్మీకాంత్ రెడ్డి,కురవ పల్లయ్య,చక్రీధర్ రెడ్డి,మోనేష్ మరోజు,రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,భాస్కర్ యాదవ్,శ్రీరాములు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,హరి,ముని రెడ్డి,డ్యామ్ శ్రీను,మాలిక్,యుగంధర్,రాము, నరసింహులు,గోవిందు, వీరేష్, తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్, హరికృష్ణ,రాము,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## నక్కలగుట్ట మార్గంలో రాకపోకలు..

చొరవ చూపిన సర్పంచ్ వట్టం శ్రీనుబాబు



**అక్టోబర్ 2సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి : దుర్గం మురళి** మహబూబాబాద్:కొత్తగూడ మండలం గోపాలపురం గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగుట్టకు వెళ్లే దారి అధ్వానంగా తయారవ్వడంతో గత కొన్ని రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.
ఈ విషయాన్ని గమనించిన గోపాలపురం గ్రామ సర్పంచ్ వట్టం శ్రీనుబాబు తక్షణమే స్పందించారు. గ్రామస్తుల ఇబ్బందులను తొలగించేందుకు సొంత చొరవతో దారి మరమ్మతు పనులను చేపట్టారు. జెసిబి సహాయంతో గోతులను పూడ్చివేసి, రోడ్డును రాకపోకలకు అనుకూలంగా పునరుద్ధరించారు. తమ సమస్యను వేగంగా పరిష్కరించిన సర్పంచ్ వట్టం శ్రీనుబాబుకు గోపాలపురం గ్రామస్తులు, వాహనదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చింతకాని లో గ్రామ సభ ఏర్పాటు

సర్పంచ్ కిలారు మనోహర్ బాబు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామపంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా జ–దీ+– =ూవీ–+ స్పెషల్ గ్రామసభ నిర్వహించారు. రైతులకు పంట కుంటలు, పశుగ్రాసశీ, కూరగాయలు సాగు, ల్యాండ్ పూలింగ్ కావలసినటువంటివి రైతులు నియోగించుకొని, మీ పేర్లు కార్యదర్శి కీ తెలియజేయాలనీ గ్రామసభలో తీర్మానం చేసి పంపిస్తామని సర్పంచ్ మనోహర్ బాబు ప్రకటించారు.ఘనంగా గాంధీ జయంతి వేడుకలు గ్రామసభ కంటే ముందు గాంధీ ఫొటోకు పూలు వేసి నివాళులు అర్పించిన మనోహర్ బాబు గ్రామపంచాయతీ సిబ్బంది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు ఉప సర్పంచ్ కోలా ఉమారాణి వార్డు మెంబర్లు కిలారు బాబురావు, షేక్ రహీమ్ తుల్లా, పొనుగోటి బాబు, అగ్రికల్చర్ ఏఈఓ



అంగన్వాడీ సిబ్బంది,నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ 157 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ, మరియు గాంధీ పదం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157 వ జయంతి ఉత్సవాలను చింతకాని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ,గాంధీ పదం నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు .
ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ ఎక్స్ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు సర్పంచులు కిలారి మనోహర్, లోయ ఉపేందర్ బండెల నాగార్జున ఆలస్యం బసవయ్య పంది మురళి నెల్లూరి కోటేశ్వరరావు కంచుమర్తి రామకృష్ణ టిడిపి నాయకులు తేలుకుంట్ల శ్రీను, యడ్లపల్లి శ్రీనివాస్ ,బండి సైదీశ్వరరావు, ఆదినారాయణ , కూరపాటి రాము సింగాల రవి పెంటేల అప్పారావు పరసగాని వెంకట్రావు, సతీషు ,షాజహాన్ చేబ్రోలు ఉపేందర్ పగడాల నాగరాజు దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోడను కూలగొట్టిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలి..

## జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం.

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల పట్టణ కేంద్రంలోని 2అఃఽ రైల్వే గేట్ నందు జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం కమిటీ హాల్ స్థలం లో అక్రమంగా చొరవడి ,ఎవ్వరి అనుమతి లేకుండా కాంపౌండ్ గోడను కూలగొట్టిన విజయవాడ వెంకటరాములు వ్యక్తి పై మరియు వారి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో గద్వాల్ పట్టణ పోలీస్ స్టేషన్లో ూ× కళ్యాణ్ కుమార్ గారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.



## ఉమ్మడి మండలాలకు గోదావరి జలాలు అందించాలి-సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి నాగయ్య

**అక్టోబర్ 2 సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (పతినిధి:మురళి** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కోమట్ల గూడెం గ్రామపంచాయతీ నర్సిగూడెం గ్రామంలో కొత్తగూడ గంగారం గూడూరు సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నక్క సైదులు అధ్యక్షతన సిపిఎం పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ ఎల్ నీనో కారణంగా వర్షాభావం ఏర్పడి సాగు చేయడం ప్రజలకు కష్టతరమైందన్నారు. వందల ఎకరాలు బీడు భూములుగా మారాయి అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు పూర్తి వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాకాల నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలను అందించి ఉమ్మడి మండలాన్ని సస్యశ్యామలం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, దుర్గం లక్ష్మయ్య, కర్ర శ్రీనివాసరెడ్డి, మల్లేశం, పాపయ్య, బోయిని ఐలయ్య, పద్మ, సారక్క, మమత, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సికె.న్యూస్. గుడియత్నూర్:** గుడిహత్నూర్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి వేడుకల ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం అహింస, సత్యాగ్రహం మార్గంలో చేసిన పోరాటం, ఆయన త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడే శీల గారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోడసం దౌలత్ రావు గారు, మండల ఉపాధ్యక్షులు మోహితే మారుతి గారు, మాజీ జెడ్పీటీసీ మస్కే మాధవ్ గారు, మండల ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు విశ్వంబర్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ససనె మాధవ్ గారు, గణేష్ గౌడ్ గారు, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గారు, మండల కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ ఆడే జైపాల్ గారు, పోలే విష్ణు గారు, మండల జనరల్ సెక్రటరీ కాగ్నే రాంకిషన్ గారు, బుద్దె గోవింద్ గారు, రాచర్ల సత్యనారాయణ గారు, శ్రీధర్ మహారాజ్ గారు, లక్మణ్ బాలేరావు గారు, దేవరావు గారు, ఆడే క్రాంతి కుమార్ గారు, షకీల్ గారు, సమీర్ గారు, వసీం పటాన్ గారు, కుంబ్లే శ్యామ్ గారు, పెందుర్ జీవన్ గారు, కోట్నాక్ గణేష్ గారు, చల్కల రాజు గారు, పరశురాం గారు, రమేష్ గారు, సత్తన్న గారు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పోలంపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలకు ఘనంగా ఏర్పాట్లు,

**చెరువు కట్ట వద్ద స్థలం చదును గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్నాహాలు,**



**అక్టోబర్ 02 సీ కే న్యూస్ చేగుంట :**చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సంబరాల కోసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.చెరువు కట్ట వద్ద బతుకమ్మ ఆడే స్థలంలో పిచ్చి మొక్కలు, రాళ్లు తొలగించి జెసిబి సహాయంతో చదును చేసే పనులు చేపట్టారు. మహిళలు సురక్షితంగా, సౌకర్యవంతంగా బతుకమ్మ ఆడుకునేందుకు విశాలమైన స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు.

గ్రామ సర్పంచ్ కొండి రాజలక్ష్మి స్వామి, ఉప సర్పంచ్ సత్యగౌడ్, కార్యదర్శి వెంకటేష్, స్వయంగా పనులను పర్యవేక్షిస్తున్నారు. పండుగ రోజు లైటింగ్, మంచినీరు, పారిశుధ్యం వంటి వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి, మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి, ఉప సర్పంచ్ సత్య గౌడ్, కార్యదర్శి వెంకటేష్, ఇరిగేషన్ సూపర్వైజర్, యువకులు టప్ప భానుచందర్ నర్సింలు, నరేందర్, సాదు, బాలకృష్ణ, పాల్గొన్నారు,

# పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులుగా తిరుపతి రెడ్డి, కార్యదర్శి గా రాజశేఖర్



**అక్టోబర్ 02 సీ కే న్యూస్ చేగుంట** :చేగుంట మండల ఉపాధ్యాయ సంఘం పిఆర్టీయు మండల అధ్యక్షులు గా పోతిరెడ్డి తిరుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ,ని గజాగట్ల నాగరాజు అధ్యక్షతన 2026-2028 కి గాను ఎన్నుకున్నారు,

ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతి, రాజశేఖర్ మాట్లాడుతూ తమా పై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ప్రాథమిక సభ్యునికి,ఎప్పుడు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తూ సంఘ అభివృద్ధికి అందరిని కలుపుకొని ముందుకు వెళ్తానని అన్నారు

ఈ ఎన్నికల కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్, గౌరవాధ్యక్షులు సబ్బాని శ్రీనివాస్, మండల రాష్ట్ర అసోసియేటె అధ్యక్షులు వెంకట్ రాం రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఎన్ శంకర్, జిల్లా కార్యదర్శి కరుణ సంతోషి వివిధ మండలాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ పేపర్ మిల్ డస్ట్ తో కళ్ళకు ముప్పు, కళ్ళు పోయే ప్రమాదం

- గ్రామ ప్రజల ఆవేదన, పట్టించుకోని అధికారులు



**అక్టోబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ పొలంపల్లి డెక్కన్ పేపర్ మిల్ నుండి వస్తున్న నల్లటి బూడిద,డస్ట్ కారణంగా పొలంపల్లి గ్రామ ప్రజల కళ్ళకు తీవ్ర ముప్పు ఏర్పడింది,రోడ్లు,ఇళ్లపైపేరుకుపోతున్న ఈ డస్ట్ గాలిలో కలిసి కళ్ళలోపడుతుందని గ్రామస్తుల ఆవేదనకళ్ళల్లోమంటలు,దురద, నీరుకారడం పెద్దలకు చిన్నలకు కంటిలోపడడంతో వృద్ధులు, మహిళలు బయటకు రాలేని పరిస్థితి,నిర్లక్ష్యం చేస్తే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉందనిడాక్టర్లు హెచ్చరించారు,

**గ్రామ ప్రజల డిమాండ్,**

వెంటనే కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించాలి. మిల్ యాజమాన్యం డస్ట్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని, బాధితులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. నష్టపోయిన బాధ్యతలకు నష్ట పరిహారం చెల్లించాలి, లేదంటే గ్రామ పంచాయతీ పాలకవర్గంతో డెక్కన్ పేపర్ మిల్ ను ముట్టడిస్తాం డెక్కన్ పేపర్ మిల్ ను ఇక్కడి నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు,

# ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న డి ఎల్ వో విజయలక్ష్మి కొత్తూర్ ఎంపీడీవో డాక్టర్ అరుంధతి



- సమానత్వంతో కూడిన ప్రజాస్వామిక పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే గాంధీజీ ఆశయం
- గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త
- ప్రత్యేక గ్రామసభ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్తూరు ఎంపీడీవో డాక్టర్ అరుంధతి ఎం పి ఓ స్వాతి
- గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త

**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సీకే న్యూస్ ప్రతినిధి,అక్టోబర్ 02:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో సమానత్వంతో కూడిన ప్రజాస్వామిక పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయమని గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త అన్నారు గాంధీ జయంతి సందర్భంగా గూడూరు లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు లో నిర్వహించారు అనంతరం ప్రత్యేక గ్రామసభలో ఉప్పల దయానంద్ గుప్తా

మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం అహింస సమానత్వం ప్రజాస్వామ్య విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని దయానంద్ గుప్త పిలుపునిచ్చారు సమాజంలో వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు గౌరవం హక్కులు లభించేలా కృషి చేయడమే గాంధీజీకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు

గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని గ్రామసభలు ప్రజాస్వామ్యానికి పునాదులుగా నిలుస్తాయని ఆయన అన్నారు గ్రామ సమస్యలను ప్రజల సమక్షంలో చర్చించి అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు ఎంపీడీవో అరుంధతికి గ్రామానికి సంబంధించి నిజాం కాలంలో నిర్మించిన కోట బురుజు కి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని లిఖితపూర్వకంగా ఎంపీడీవో అరుంధతి ఎంపీ ఓ స్వాతి కి వినతి పత్రం అందజేశారు గ్రామంలో నుంచి పల్లె ప్రకృతివనంకి లేబర్ కార్డు ద్వారా రోడ్డు మంజూరు చేయాలని పంచాయతీ పాలకవర్గం రైతులు అధికారులను కోరారు అనంతరం గూడూరు పంచాయితీ మ్యాప్ పరిశీలించారు మ్యాప్ లో ఉన్న రహదారులు ఇండ్లు మెయిన్ రోడ్ డ్రైనేజ్ మ్యాప్ ద్వారా సెక్యూరిటీరి అధికారులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డా.అరుంధతి,ఎంపీ ఓ స్వాతి,డి ఎల్ పి విజయలక్ష్మి,స్రవంతి,వెటర్ని డాక్టర్ పద్మిని,పంచాయతీ గూడూరు సెక్యూరిటీరి దీపిక, మిషన్ భగీరథ ఏ ఈ మొయిద్దీన్,ఉప సర్పంచ్ ఆరోగ్యం,శివ చారి,గట్టు లక్ష్మి చంద్రయ్య,మోడీ వినోద దర్శన్,మైలారం శ్రీదేవి దయానంద్,పెండ్లిమడుగు అరవింద్ గౌడ్,జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మైలారం దేవేందర్,మీసాల సప్న సదానందం గూడూరు మాజీ సర్పంచ్ రాయపు రెడ్డి గూడూరు మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్ అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు ,కారోబార్ రాజు, గూడూరు గ్రామ మహిళా సంఘ అధ్యక్షురాలు గట్టు అనురాధ వడ్ల సరిత కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్‌లో ఘనంగా ఖపూూ ఆవిర్భావ దినోత్సవం

**అంబేద్కర్ భవన్ వద్ద ఖపూూ జెండా ఆవిష్కరణ**




**అక్టోబర్ (02) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

నారాయణఖేడ్: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (ఖపూూ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ అంబేద్కర్ భవన్ వద్ద శుక్రవారం ఖపూూ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఖపూూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కొటారి నర్సింలు మాట్లాడుతూ.. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (ఖపూూ) 1998 అక్టోబర్ 2న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలుగు రాష్ట్రాల్లో దళితుల సమస్యల పరిష్కారం, ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో ఏర్పడిందన్నారు.

ఖపూూ ఆవిర్భావం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో దళితులపై కొనసాగుతున్న అంటరానితనం, కుల వివక్ష తదితర వివక్ష రూపాలపై సర్వేలు నిర్వహించి వాటిని వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిందన్నారు. ప్రభుత్వాలు స్పందించని సందర్భాల్లో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించడంతో జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు జరిగిందని తెలిపారు.

ఖపూూ భాగస్వామ్యంతో జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి దళితులు ఎదుర్కొంటున్న వివక్ష రూపాలను పరిశీలించిందని, వాటి నిర్మూలనకు 104 సిఫారసులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిందని పేర్కొన్నారు. అయితే ఆ సిఫారసుల అమలులో ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపించిందని, కొద్దిపాటి సిఫారసులు మాత్రమే అమలవుతున్నాయని అన్నారు.

ఖపూూ ఆవిర్భావం నుంచి దళితుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు, ఎస్సీ--ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం, దళితులకు స్మశానవాటికల నిర్మాణానికి సంబంధించిన 1235 జీవో వంటి అంశాల్లో ఉద్యమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ దళితులకు రాజ్యాంగ హక్కులు నిరాకరించబడినా ఖపూూ వారి పక్షాన నిలబడి అన్యాయాలను ప్రశ్నిస్తోందన్నారు.

ప్రభుత్వాలు రాజ్యాంగపరంగా దళితులకు అందాల్సిన హక్కులు, చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాబోయే రోజుల్లో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ఉద్యమాలను బలోపేతం చేసి దళితులు, బహుజనులు హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కన్షీరాం, అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్. నర్సింలు, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ యువజన్ అధ్యక్షులు సంతోష్, సీఐటీయూ జిల్లా నాయకులు రమేష్, మైనారిటీ సంఘం డివిజన్ అధ్యక్షులు మనోద్దీన్ కుర్షిత్, ఖపూూ జిల్లా నాయకులు ఎస్. గణపతి, అరుణ్, గౌతం, రామప్ప, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కైవసం చేసుకున్న ఖాజాబీ



**అక్టోబర్ (02) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు ఖాజాబీ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. బోధనా రంగంలో అంకిత భావంతో పనిచేస్తూ గణిత శాస్త్రంలో విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న సేవలకు గాను ఈ అవార్డు గుర్తింపుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారితో పాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేట మైనారిటీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసిన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఖాజబీ ను ఘనంగా సత్కరించారు.

# కేంద్ర నిధులను తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు

**ఎంపీ నగేశ్ చొరవతో వచ్చిన నిధులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారు**

**బీజేపీ మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్**

**సికె.న్యూస్. బజార్హత్నూర్:**బజార్‌హత్నూర్: కేంద్ర ప్రభుత్వ నిధులతో, ఆదిలాబాద్ ఎంపీ గోదాం నగేశ్ ప్రత్యేక చొరవతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన చొరవతోనే నిధులు మంజూరైనట్లు ప్రచారం చేసుకోవడం ‘అత్త సొమ్ము అల్లుడి దానం’ అన్నట్లుగా ఉందని బీజేపీ మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు.శుక్రవారం బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇచ్చోడ నుంచి చందనాయక్ తండా వరకు సుమారు రూ.30 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ (జ=×ఖీ)లోనే కేంద్ర ప్రభుత్వ నిధుల విషయం స్పష్టంగా ఉందని తెలిపారు.కేంద్ర నిధులతో, ఎంపీ గోదాం నగేశ్ చొరవతో మంజూరైన పనులను ఎమ్మెల్యే తన ప్రోద్బలంతో జరుగుతున్నట్లు చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని శ్రీనివాస్ అన్నారు. అభివృద్ధి పనులకు ఎవరు నిధులు తీసుకొచ్చారు, ఎవరి చొరవతో మంజూరయ్యాయి అనే వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు.మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ఎంపీ గోడం నగేశ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఆయన చొరవతోనే గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరవుతున్నాయని శ్రీనివాస్ పేర్కొన్నారు.దేద్రా గ్రామానికి గతంలో సుమారు రూ.4 కోట్లతో రహదారి పనులు మంజూరైనప్పటికీ, అటవీశాఖ అనుమతులు లేవనే కారణంతో పనులు ముందుకు సాగకుండా నిలిచిపోయాయని ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో ఎమ్మెల్యే తన సొంత గ్రామానికి డబుల్ రోడ్డు సౌకర్యం కల్పించుకున్నారని ఆరోపించారు.ఇన్నాళ్లు గిరిజన ప్రాంతాల సమస్యలపై పెద్దగా స్పందించని ఎమ్మెల్యేకు ఇప్పుడు ఒక్కసారిగా గిరిజనులపై ప్రేమ పుట్టుకురావడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని శ్రీనివాస్ విమర్శించారు.గిరిజనులపై నిజమైన ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే కేంద్ర నిధులతో, ఎంపీ నగేశ్ చొరవతో జరుగుతున్న అభివృద్ధి పనులకు క్రెడిట్ కొట్టేయాలని ప్రయత్నించకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ గోదాం నగేశ్ చేస్తున్న కృషిని ప్రజలు గుర్తిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు పూర్తి వాస్తవాలను తెలియజేస్తామని పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త శంకర్, అల్కె గణేష్, నానం రమణ, సూది నందు, చట్ల ఉత్తం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.






**సికె. న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:**అహింసను ఆయుధంగా, సత్యమే మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం స్థానిక గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పిడి రాజు, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు.

# గాంధీ,చిత్రపటానికి,పూలమాలలు,వేసి నివాలర్పించి పెంజర్లా పాలకవర్గం

- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- పెంజర్లలో వాడి వేడిగా సాగిన గ్రామసభ
- గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పాలకవర్గం



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 02 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని వెంచర్ల గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామాన్ని అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామపంచాయతీలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ ఎర్రోళ్ల జగన్,పాలకవర్గంతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెంజర్లలో జరిగిన గ్రామసభ వాడి వేడిగా సాగింది.ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సమస్యలను గ్రామ సభలో చర్చించి,ప్రజల భాగ్యస్వామ్యంతో పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హతలు ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలపై అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా ప్రజా ప్రతినిధులు,అధికారులు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.పెన్షన్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాల్లో అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తాగునీరు, రహదారులు,విద్యుత్, పారిశుద్ధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను కూడా గ్రామసభ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో కొత్తగా వేస్తున్న గ్యాస్ పైప్ లైన్ పై గ్రామస్తులు అభ్యంతర వ్యక్తం చేశారు.అలాగే ఎలక్ట్రిసిటీ స్తంభాలు కూడా గ్రామంలో వేయొద్దని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గౌస్, ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి,వార్డు సభ్యులు మంద మాధవి, భారతమ్మ,ఆర్ రాములు,కే మైబూజీ,కే వేదాంత చారి, ఆకనపల్లి మాధవి ఏఎన్ఎం సునంద,అంగన్వాడీ టీచర్స్ కే జ్యోతి,ఇందిరమ్మ,మామిడి రాజేందర్ రెడ్డి,ఆశ వర్కర్ దేశాల లక్ష్మమ్మ,గ్రామ యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు,





**అక్టోబర్ 02 సీ కే న్యూస్ చేగుంట :**మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చెన్నారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మరియు చేగుంట మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు, ఇట్టి ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో మరియు సిబ్బంది గ్రామపంచాయతీలో సర్పంచులు సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి వీజీపీపీ ప్లాన్ తయారు చేయడమైనది అదే విధంగా వీబీజీ రాంజికి సంబంధించి ఆ 125 రోజులు పని దినాలు పెంచిన విషయము మరియు అక్టోబర్ 2026 నుంచి మా జూన్ 2027 వరకు ప్రతి ఆక్టివ్ జాబ్ కార్డుకు 125 రోజులు పని దినాలు కల్పించుటకు పనులు గుర్తించడం జరిగింది. ఇట్టి పనులనుగ్రామపంచాయతీ తీర్మానాలతో మండల పరిషత్ తీర్మానాలతో మంజూరుకు పంపించడం జరుగుతుంది. అదే విధంగా అన్ని గ్రామ పంచాయతీల్లో అంగన్వాడీ భవనాలను సర్పంచులు పాలకవర్గం మరియు సెక్రెటరీ పరిశీలించి అక్కడ కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు తీర్మానం చేయడం జరిగింది. మరియు అన్ని గ్రామపంచాయతీలో సానిటేషన్ డ్రింకింగ్ వాటర్ కార్యక్రమాలు మరియు బాల్య వివాహాలు నిర్మూలన కార్యక్రమాల మీద చర్చలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు,

## పోరాటాలతో జనగణనలో ఓబీసీ కులగణనను సాధిద్దాం

- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్
- ఓబీసీ కులగణన కోసం శంషాబాద్‌లో మహా గర్జన!
- అక్టోబర్ 4న భారీ బహిరంగ సభ



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ లో పోరాటాలతో జనగణనలో ఓబీసీ కులగణనను సాధిద్దామని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.ఈ నెల 4న శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ కులగణన సాధన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ కోరారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో గొల్లపల్లి రోడ్డులో మధ్యాహ్నం 3 గంటలకు సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ సభకు మున్సిపాలిటీలోని కాంగ్రెస్ కార్యకర్తలు అదేవిధంగా కొత్తూరు మండలం పరిధిలోని వివిధ గ్రామ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు,ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో హాజరై కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**గద్వాల మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి కార్యక్రమం**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :గద్వాల మున్సిపాలిటీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, సత్యం అనే మార్గాలను అనుసరించి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, పరిశుభ్రత, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్. సీనియర్ నాయకులు మున్సిపల్ కమిషనర్. అధికారులు, వార్డ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**చింతకానిలో టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం....**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు( టీయూడబ్ల్యూజే )జిల్లా కార్యవర్గ సభ్యులు గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు టి యు డబ్ల్యూ(ఐ జె యు )రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం చింతకాని టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో స్థానిక చింతకాని సెంటర్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్యం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు పేర్కొన్నారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుతామని వారు తెలిపారు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మండల బాధ్యులు పెరిక నాగేశ్వరరావు మంద శివ, అలవాల వెంకట నరసయ్య చిట్టూరి నరేష్, అంబటి శాంతయ్య తూము నరసింహారావు గండారపు రామారావు జొన్నలగడ్డ మల్లేశ్వరి గడ్డం విజయ్ వేల్పుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పాతర్లపాడులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ లక్ష్మి అచ్చయ్య**





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : అక్టోబర్ 02,: గాంధీ జయంతిని పురస్కరించుకుని పాతర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింస, శాంతి, సేవాభావం వంటి విలువలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు, వెటర్నరీ శాఖ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్**

ఆదిలాబాద్: పీసీసీ ఆదేశాల మేరకు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారు తెలిపారు.

ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడంతో పాటు, ఆయన దేశానికి అందించిన సేవలను, సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను స్మరించుకోనున్నారు.గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత కోసం కృషి చేయాలని సాజిద్ ఖాన్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గాంధీ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇంచార్జ్ అయినందుకు బెజంకి అనిల్ కుమార్ గరుకు షాల్వా తో సన్మానం చేసిన మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ గారు,ఓబీసీ విభాగం అధ్యక్షులు అంబకంటి అశోక్ ,జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజషన్ ఇంచార్జ్ బెజ్జంకి అనిల్ , ఆదిలాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా గారు,అల్‌బఖ జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్ గారు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు నాహీద్ , శ్రీలేఖః, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు బండి దేవిదాస్ చారి మందాకిని గారు, సెక్రటరీలు పురుషోత్తం రెడ్డి సిరాజుద్దీన్ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, వార్డ్ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

-- సాజిద్ ఖాన్
మాజీ డీసీసీ అధ్యక్షులు, ఆదిలాబాద్

## స్వకుళసాళి మహిళ మండలి సభ్యులకు విరాళం అందజేసిన మాజీ జడ్పీటీసీ,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**బాసు శ్యామల హనుమంతు నాయుడు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని వేదనగర్ కాలనీ లో శ్రీ శివాలయ పాండురంగ మందిరం నందు నూతన పల్లకి కి 20,000/- రూపాయలను విరాళం ప్రకటించి,స్వకుళసాళి మహిళ మండలి సభ్యులకు నగదును అందజేశారు.....

ఈ కార్యక్రమంలో చక్రీధర్ రెడ్డి,శ్రీరాములు,ముని రెడ్డి,డ్యామ్ శ్రీను,చంద్రశేఖర్,నరసింహులు, గోవిందు,విజయ్, మనోహర్,తిమ్మప్ప, రాముడు,మరియు స్వకుళసాళి సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు....

## జాతీయ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలి

- అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని ఉస్మానియా క్యాంపస్‌లో సదస్సు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని, అక్టోబర్ 2** :మాదిగ విద్యార్థుల భవిష్యత్తు, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించనున్న జాతీయ విద్యార్థుల సదస్సుకు మాదిగ విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు.చింతకాని మండలం బొప్పారం గ్రామంలో మాదిగ విద్యార్థులను సదస్సుకు సమీకరించే కార్యక్రమం నిర్వహించారు. మాదిగ జాతి భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా, ఆత్మగౌరవాన్ని కాపాడే లక్ష్యంతో కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.ఎమ్మార్పీఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి కుక్కల దిలీప్ మాదిగ అధ్యక్షతన, మాజీ మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి హైదరాబాద్‌కు తరలించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాయల రఘువర్మ, పెద్దపొంగు సందీప్, గురిజాల వికాస్, బోయ పండు, బోయ అజయ్, చిర్రా కార్తీక్, రాయబారక్ ప్రశాంత్, బోయ నవీన్, దర్శనవీన్, చిర్రా పవన్ కళ్యాణ్, రాయల శశికిరణ్, గురిజాల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో ఓబీసీ కులగణన కోసం ఉద్యమిద్దాం

- అక్టోబర్ 4న గొల్లపల్లి రోడ్డులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేద్దాం
- కొత్తూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి
- కొత్తూర్ నుంచి వెయ్యి మందితో తరలివస్తాం



**షాద్నగర్ నియోజకవర్గ కొత్తూర్ సి కే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 02** :ఓబీసీ కులగణన, బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలనే డిమాండ్‌తో బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అక్టోబర్ 4న శంషాబాద్ పరిధిలోని గొల్లపల్లి రోడ్డులో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలోఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీ కులగణన, రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధనకు జాతీయ స్థాయిలో కూడా పోరాటం అవసరమని అన్నారు.రాహుల్ గాంధీ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించి, వారి హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ తరఫున పలు హామీలు ఇచ్చారని చంద్రశేఖర్ గుర్తుచేశారు. బీసీల జనాభా, రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. అక్టోబర్ 4న జరిగే సభకు బీసీ వర్గాల ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కొత్తూర్

నుంచి వెయ్యి మందితో తరలివస్తాం వస్తాం,అక్టోబర్ 4న గొల్లపల్లి రోడ్డులో నిర్వహించే ఓబీసీ కులగణన బహిరంగ సభకు కొత్తూర్ మండలం నుంచి సుమారు వెయ్యి మందితో తరలివస్తామని కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి తెలిపారు.గొల్లపల్లి,గ్రామంలో,బీసీల హక్కుల సాధనకు జరిగే ఈ సభలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కొనియాడారు వివిధ గ్రామాల నుండి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం జరగాలంటే జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీలంతా ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు

## మార్కెట్‌లో ఐదు షటర్ల ప్రారంభోత్సవం



**వలిగొండ, అక్టోబర్ 2 (సి.కె. న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మెల్యే సహకారంతో మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఐదు షటర్లను శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. మార్కెట్ అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చి షటర్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసినట్లు మార్కెట్ కమిటీ ప్రతినిధులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, మత్స్యగిరిగుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మలుగు మాధవి పాల్గొన్నారు.అలాగే వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు పాలేపాక జానకిరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, జిల్లా నాయకులు చెరుకు శివయ్యగౌడ్, మండల నాయకులు గంధం మల్ల నరసింహ, బొడిగ వెంకటేశం, ఉలిపే మల్లేశం, మామిడి సత్తిరెడ్డి, బద్దం సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాపాలనకు పెద్దపీట వేస్తూ వలిగొండ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు.

## మొగిలిపాకలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**వలిగొండ, అక్టోబర్ 2 (సి.కె. న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జడిగె బిక్షపతి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి సత్తిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి పావని, రెండో వార్డు సభ్యుడు చలిచిమల గణేష్, ఎనిమిదో వార్డు సభ్యుడు జక్క పద్మ జనార్ధన్ రెడ్డి, ఉక్కుర్తి పద్మ, మొగిలిపాక ప్రేమలత, షేక్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యాస నిషాకర్ రెడ్డి, యాస అంజిరెడ్డి, మొగిలిపాక శ్రీకాంత్, ఉక్కుర్తి నవీన్, మచ్చ వైకుంఠం, మచ్చ నరేష్, మొగిలిపాక స్వామి, గుండాల సాయిరాం, బీమనబోయిన సాయికుమార్, షేక్ నన్నేసాబ్, వెలుసూచి నరేందర్ చారి, జక్కుల ముత్యాలు, శ్యామల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన ఆశయాల సాధనకు ప్రజలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# తుక్కాపూర్‌లో ఘనంగా







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తుక్కాపూర్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ, మహిళా భవన ప్రారంభోత్సవ ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ జనగం పాండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు గాంధీజీ విగ్రహ కమిటీ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించి, మహిళా భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జనగం పాండు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి కార్యక్రమానికి ఆహ్వానించారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.
గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా అన్ని పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు నెంబర్లు సభ్యులు ఉపసర్పంచ్ మహిళా సంఘం అధ్యక్షురాలు గుంత లక్ష్మి, సరస్వతి, వీఓఎల్ ఉపేంద్ర, లింగమణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.సీసీలు మల్లేశం, అప్సర్, భార్గవి, మమత, పద్మ, రజిత తదితరులు హాజరయ్యారు.
తుక్కాపూర్ గ్రామ పెద్దలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు.

## కుచ్లాపూర్, కంగుట్ట గ్రామాల్లో పర్యటించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఆడే గజేందర్



**సికె.న్యూస్.బోథ్:** బోథ్: బోథ్ మండలంలోని కుచ్లాపూర్, కంగుట్ట గ్రామాల్లో నేడు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పర్యటించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు కుచ్లాపూర్ గ్రామానికి చెందిన మదస్సు సంగీతకు రూ.1,40,000, కంగుట్ట గ్రామానికి చెందిన తోట రమేష్‌కు రూ.31,000 విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల అధ్యక్షుడు మేరుగు భోజన్న,ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్,కుచ్లాపూర్ సర్పంచ్ మైలి నారాయణ,ఉప సర్పంచ్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి,టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,ూజ మెంబెర్స్ చాట్ల ఉమేష్,గడ్డం సురేందర్,మహ్మద్,రాజు రెడ్డి బోథ్ మండల అధికార ప్రతినిధి అచ్యుత్ రెడ్డి,జనరల్ సెక్రటరీ అబూద్,సున్నపు శ్రీనివాస్,మాజీ బ్లాక్ చైర్మన్ మేరుగు నర్సింహదాస్,గ్రామ అధ్యక్షుడు భోజన్న, ననిగంటి లక్ష్మారెడ్డి,పోతారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు బొజ్జ సాయన్న, బుక రాములు,యండి సద్దాం,సన్నీ రెడ్డి,జల్పత్,రహీంద్దీన్,అలీం,దోర శేఖర్,అమీరొద్దీన్,మేరుగు రమణ,మారుతీ ధన్నూర్ గ్రామ అధ్యక్షులు అభిరెడ్డి,పట్నాపూర్ గ్రామ అధ్యక్షులు గుణవంత్,జగన్ తదితరులు ఉన్నారు

## ఆర్టీఐ యాక్టివిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా తాళ్లూరి నరసింహారావు



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ అక్టోబర్ 02 2026:** సమాచార హక్కు చట్టం--2005 యాక్టివిస్ట్ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా తాళ్లూరి నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం--2005 యాక్టివిస్ట్ సొసైటీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భావుసింగ్ నాయక్ చేతుల మీదుగా నూతన జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి నరసింహారావుకు ఐడీ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లూరి నరసింహారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వర్తిస్తానన్నారు. సమాచార హక్కు చట్టం--2005 ద్వారా ప్రజలకు లభించే హక్కులు, సమాచారాన్ని పొందే విధానంపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తూ, సంస్థ లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.
అనంతరం సంస్థ ప్రతినిధులు, సభ్యులు నూతన జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి నరసింహారావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## సోన్పల్లి లో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి

- 98 గంజాయి మొక్కలు స్వాధీనం -- విలువ సుమారు రూ.9.80 లక్షలు
- చీణూూ చట్టం కింద కేసు నమోదు
- ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :** ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్. రమేష్, సిరికొండ ఎస్సై విక్రం ఆధ్వర్యంలో పోలీసులు సోన్పల్లి గ్రామంలో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.సోన్పల్లి గ్రామానికి చెందిన నిందితుడు తోడసం ముయ్యి (78) తన ఇంటి ముందు భాగంలో అక్రమంగా గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో సీఐ సీహెచ్. రమేష్ సదరు ఇంటిపై పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితుడు తోడసం ముయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, గంజాయిని సేవించడం, విక్రయించి డబ్బులు సంపాదించేందుకు సాగు చేస్తున్నట్లు వెల్లడించాడు. ఇంటి వద్ద సాగు చేస్తున్న 98 గంజాయి మొక్కలను తొలగించి, సుమారు రూ.9,80,000 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిపై చీణూూ చట్టం కింద కేసు నమోదు చేసి, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్. రమేష్ తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ సాగు, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. గంజాయి పండించిన రవాణా చేసిన వ్యాపారం చేసిన సేవించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా గంజాయి పండించిన రైతులకు ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 150 ఎకరాలకు ప్రభుత్వ పథకాలు వర్తించకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

## గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 2.** గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి అధ్యక్షతన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎదీ+-=ూవీ-+ ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, గ్రామపంచాయతీ కార్యక్రమాలపై చర్చించారు.కార్యక్రమంలో ూూూ, గ్రామ ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ఉద్యోగులు పాల్గొన్నారు.అలాగే గ్రామ నాయకులు, పెద్దలు, యువత పాల్గొని గాంధీజీ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు నెంబర్లు యువకులు పాల్గొన్నారు

## గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన, సర్పంచ్ పాలకవర్గం



**అక్టోబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, వార్డు సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అహింస, సత్యం అనే ఆయుధాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన చూపిన శాంతి, సత్య మార్గాల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వారు పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా పనిచేయడమే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల కోసం గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం -- మాజీ సర్పంచ్ అందజేత

**సీకే న్యూస్, వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు, అక్టోబర్ 2:** కంచనపల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు.
గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై గ్రామ ప్రజలు, యువత గ్రామసభలో చర్చించారు.
మాజీ సర్పంచ్‌కు సంబంధించిన పెండింగ్ బిల్లుల విషయమై సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు.
పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించి సమస్యను పరిష్కరించాలని సర్పంచ్‌ను కోరారు.
గతంలో పలుమార్లు ఈ విషయాన్ని ప్రస్తావించినప్పటికీ, గ్రామసభలో మరోసారి పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు - ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్.

- ఆటల నందు క్రీడా స్పూర్తిని కలిగి ఉండి పాల్గొనాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
- అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు జిల్లా పోలీసు వార్షిక క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి.
- అట్టహాసంగా వార్షిక జిల్లా పోలీసు క్రీడలు ప్రారంభం.
- రాష్ట్రంలోనే ఉత్తమ పేరు వచ్చేలా కృషి చేసిన ప్రతి ఒక్క ఆదిలాబాద్ పోలీసు సిబ్బందికి అభినందనలు.
- మూడు రోజులపాటు కొనసాగనన్న పోలీసు వార్షిక క్రీడా పోటీలు.
- వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా జిల్లా ఎస్పీ, అధికారులు.
- 800 మీటర్లు,400 మీటర్ల పరుగు పోటీలను ప్రారంభించిన ముఖ్య అతిథులు.

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్

అనునిత్యం పోలీసు విధులలో నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా స్థాయి పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అధికారులతో కలిసి పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం నందు రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకటి ఆధ్వర్యంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లాలోని 6 బృందాలుగా ఉన్నటువంటి విక్టర్స్, టైటాన్స్, వారియర్స్, టైగర్స్, గ్లాడియేటర్స్, రాయల్స్ లుగా ఉంటూ చక్కటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి ముఖ్య అతిథులు అందరితో కలిసి శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని క్రీడాకారులైనటువంటి వారు పరేడ్ మైదానం చుట్టూ తిరిగి ముఖ్య అతిథులకు అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం అదనపు ఎస్పి పి మౌనిక ఐపీఎస్ క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్పూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు నిర్వహించే పోలీసు విధులు అయినటువంటి బందోబస్తులు, క్రైమ్ డిటెక్షన్లు, ఉద్యోగం, లాంటి విధులకు ఆటవిడుపుగా ఇలాంటి పోలీసు క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి పోటీల్లో పాల్గొని సిబ్బంది తమ తీయటి గుర్తులను వచ్చే సంవత్సరం వరకు గుర్తుచేసుకోవచ్చు అని తెలిపారు.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ మాట్లాడుతూ పోలీసులు అనునిత్యం వివిధ రకాలైనటువంటి విధులలో నిమగ్నమై ఉంటారని వాటిని మరచిపోతూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందోత్సవాల మధ్య ఈ వార్షిక క్రీడల పోటీలలో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా తెలిపారు. పోలీసుల ప్రతి రోజు శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నియంత్రణ మరియు పరిశోధన, బందోబస్తులు ఇలాంటి విధులలో నిమగ్నమై ఉంటారని వారందరూ ఎలాంటి క్రీడలలో పాల్గొనడం వల్ల మంచి క్రీడా స్పూర్తి పెరగడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జిల్లా పోలీసులకు మంచి పేరు కీర్తి ప్రతిష్టలు రావడానికి ప్రతి ఒక్కరు చేసిన కృషిని అభినందిస్తూ ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

తదుపరి 800 మీటర్స్, 400 మీటర్స్ పరుగు క్రీడలను అధికారులు అందరితో కలిసి ప్రారంభించారు, గెలిచిన సిబ్బందికి మెడల్స్ ను అందజేసి అభినందించారు. వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ముఖ్యంగా ఈ క్రీడలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

800 మీటర్స్ పురుషుల పరుగు విజేతలు.

1. జె రమేష్,
2. ఎం నగేష్.
3. జె సతీష్,

?? 400 మీటర్స్ మహిళల పరుగు విజేతలు.

1. పి పూజ,
2. టి మల్లేశ్వరి,
3. సిహెచ్ శిల్ప

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, పిఓ ఐటిడిఏ మంద మకరందు ఐఎఎస్, ఉట్నూర్ సబ్ కలెక్టర్ కె ప్రణయ్ కుమార్ ఐఎఎస్, అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్ర వర్ధన్, ఆదిలాబాద్ ఎఫ్డిఓ ప్రథమేష్ ఐఎఫ్ఎస్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, లైబ్రరీ చైర్మెన్ మల్లెపూల నర్సయ్య, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొప్పారం గ్రామపంచాయతీ ఆఫీసులో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.బొప్పారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన అజవికా మిషన్ లో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగినది ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా గౌరవ ఎంపీడీవో చుంచు శ్రీనివాస రావు గారు హాజరు కావడం జరిగింది ఎంపీడీవో గారు మాట్లాడుతూ వి బి జి రామ్ లో 125 రోజుల పని దినాలు మరియు 375 ల పనుల గురించి వివరించడం జరిగినది అదేవిధంగా గౌరవ సర్పంచ్ షేక్ రహమతుల్లా మాట్లాడుతూ వి బి జి రామ్ లో భాగంగా ఇంకుడు గుంటలు నిర్మాణము పంట కుంటల నిర్మాణము ఊట కుంటలు బోర్వెల్ రీఛార్జ్ వ్యక్తిగత మరియు సామాజిక అవసరాల కోసం చేసే పనులను గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో టి ఏ హుస్సేన్ మరియు పంచాయతీ కార్యదర్శి రేణుక వెటర్నరీ డాక్టర్ ఫీల్డ్ అసిస్టెంట్ తడికమళ్ళ శ్రీనివాసరావు వార్డ్ నెంబర్ రాయల దావీద్ ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నందనంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ రెండు.భువనగిరి: భువనగిరి మండలం నందనం గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆర్థిక సహాయంతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలోని ప్రధాన ప్రాంతాలు, రహదారులపై కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు కెమెరాలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగెల్లి గిరిజ-రమేష్, పీఏసీఎస్ చైర్మన్ ఫకీర్ కొండల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ ములుగు లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్ట అంజయ్య గౌడ్, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి రాములు ఆశయ సాధనకు పాటుపడదాం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకానిలి సిపిఐ మాజీ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ తాళ్లపల్లి రాములు ఆశయ సాధనకు పాటుపడదామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరీ మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు గ్రామంలో తాళ్లపల్లి రాములు వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద పూలమాలు వేసిన వాళ్ళు అర్పించారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ ఆనాడు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం నైజాంపై పోరాటం చేసి అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులు దేనన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. తాళ్లపల్లి రాముల ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాల అమలులో విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేబ్రోలు ఇంద్రసేన, గ్రామ సిపిఐ నాయకులు తాళ్లపల్లి అజయ్ కుమార్ ,షేక్ పుల్లా సాహెబ్, కోటయ్య, సిద్ధ సాహెబ్ తాళ్లపల్లి రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారిణిపై అభ్యంతరకర వ్యాఖ్యలు

- వ్యక్తిపై కేసు నమోదు
- ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్




సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :ఆదిలాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ దినేష్ మటోలియాపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ సీఐ బి. సునీల్ కుమార్ తెలిపారు.

ఫుడ్ సేఫ్టీ అధికారిణి ప్రత్యూష గురువారం ఓ దుకాణాన్ని తనిఖీ చేసి పల్లీల నమూనాలను సేకరించారు. అనంతరం అది తనకు పరిచయస్తులది అంటూ పల్లీలను సీజ్ చేయవద్దు అంటూ తెలియజేసి, సీజ్ చేసిన ఎడల మీరు జిల్లాలో విధులు ఎలా నిర్వహిస్తారు అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో తెలిపారు.

అనంతరం దినేష్ మటోలియా తన వాట్సాప్ స్టేటస్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారిణి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ అభ్యంతరకర వ్యాఖ్యలతో స్టేటస్ పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బి. సునీల్ కుమార్ తెలిపారు.

## పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల బహుకరణ.:-



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి గ్రామానికి చెందిన . కామిశెట్టి కోటేశ్వరరావు (హ×జ చాస్త్రవత్) దంపతులు. .గాంధీ జయంతి. .దసరా పండుగ.లి ను పురస్కరించుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను వితరణ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామానికి అందిస్తున్న సేవలను కొనియాడడం జరిగింది.. అనంతరం కామిశెట్టి.కోటేశ్వరరావు (హఅషె చాస్త్రవత్) దంపతులకు తమకు నూతన వస్త్రాలను బహుకరించినందులకు గాను ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది...

# అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- 24 గంజాయి మొక్కలు స్వాధీనం -- విలువ రూ.2.40 లక్షలు
- పత్తి, కంది పంటల మధ్య అంతర పంటగా గంజాయి సాగు
- గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు
- నార్నూర్ సిఐ అంజమ్మ

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద




గాడిగూడ మండలం ఖండోర్ రాంపూర్ గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని గాడిగూడ పోలీసులు అరెస్ట్ చేసి, 24 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.

నమ్మదగిన సమాచారం మేరకు గాడిగూడ ఎస్ఐ జి. రమ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఖండోర్ రాంపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి, కంది పంటల మధ్య అంతర పంటగా సాగు చేస్తున్న 24 గంజాయి మొక్కలను గుర్తించారు. ఒక్కో మొక్క విలువ సుమారు రూ.10,000గా అంచనా వేయగా, మొత్తం 24 మొక్కల విలువ సుమారు లిరూ.2,40,000/-లిగా ఉంది.

**అరెస్టైన నిందితుడు:**

గేడం రాజేశ్వర్ (38) ం/శీ సోము, ఖండోర్ రాంపూర్ గ్రామం, గాడిగూడ మండలం.

నిందితుడు తన సోదరుడికి చెందిన సర్వే నంబర్ 78/182లోని 4 ఎకరాల వ్యవసాయ భూమిలో పత్తి, కంది పంటల మధ్య గంజాయి మొక్కలను సాగు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సులభంగా అధిక డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి సాగు చేసినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి పండించిన వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి రవాణా చేసిన, పండించిన, వ్యాపారం చేసిన, సేవించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గాదిగూడ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్ పేరుతో మోసం.. నకిలీ పత్రాలతో బ్యాంకు రుణం

- ఆదివాసి బాధితున్నీ చంపుతామని బెదిరించిన నిందితులు
- ఆదివాసి బాధితున్ని 67.20 లక్షల మోసం
- ముగ్గురిపై 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో అట్రాసిటీ కేసు నమోదు, ప్రధాన నిందితుడు అరెస్టు, రిమాండ్.
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్

ఆదిలాబాద్ పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో ప్లాట్ కొనుగోలు పేరుతో మోసం చేసి, నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసి, బ్యాంకు రుణం పొందినట్లు ఫిర్యాదు రావడంతో ముగ్గురు వ్యక్తులపై ఆదిలాబాద్ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.

**నిందితులు:**

1. గటిక లక్ష్మణ్ స్వామి, ం/శీ నర్సింలు, సంజయ్‌నగర్.
2. గటిక క్రాంతి కుమార్, ం/శీ గటిక లక్ష్మణ్ స్వామి.(అరెస్టు, రిమాండ్)
3. తోకల నరేష్, కౌన్సిలర్. (పరారీ)

ఫిర్యాదు వివరాల ప్రకారం.. నిందితులు ఎల్‌బీఎస్ నగర్‌లో ప్లాట్ ఉందని ఫిర్యాదుదారుడు మడావి గోపాల్ ను నమ్మించి, ప్లాట్ కొనుగోలు మరియు ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు రుణం ఇప్పిస్తామని చెప్పినట్లు తెలిపారు. అనంతరం ప్లాట్ నంబర్ 37, సర్వే నంబర్ 45కు సంబంధించిన స్థలాన్ని నకిలీ పత్రాల ద్వారా ఫిర్యాదుదారుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా రూ.53.50 లక్షల రుణం పొందించి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు, నిర్మాణ సమయంలో రుణం సరిపోదంటూ అదనంగా రూ.13.70 లక్షలు తీసుకున్నట్లు ఫిర్యాదుదారు ఆరోపించారు.1987 సంవత్సరంలో రామేశ్వర్ అనే వ్యక్తి కొనుగోలు చేసి ఉండడంతో, అదే ప్లాట్ ని నిజాన్ని దాచిపెట్టి బాధితునికి విక్రయించి మోసానికి పాల్పడడం జరిగింది. ఇల్లు పూర్తి అయి గృహప్రవేశం చేసే సమయానికి నిజం యజమాని అధికారుల సమక్షంలో ఈ ఇంటిని జప్తు చేయడం జరిగింది.2026 ఆగస్టులో మున్సిపల్ అధికారులు హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఇంటిని స్వాధీనం చేసుకోవడంతో అసలు విషయం తనకు తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ విషయంపై నిందితులను ప్రశ్నించేందుకు ఫిర్యాదుదారుడి కుమారుడు, సోదరుడు తదితరులు వెళ్లగా, వారిని కులం పేరుతో దూషించి, చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు ఆధారంగా ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ తెలిపారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, బ్యాంకు రుణం, నిర్మాణ అనుమతులు తదితర అంశాలపై విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు యువత, ఉద్యోగులు సిద్ధం కావాలి: లింగాల కమల్‌రాజు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ముదిగొండ/చింతకాని, అక్టోబర్ 3 :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత, ఉద్యోగులు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పాలని మాజీ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్‌రాజు అన్నారు. శుక్రవారం ముదిగొండ, చింతకాని మండలాల్లో నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కమల్‌రాజు కోరారు. కార్యక్రమంలో ముదిగొండ, చింతకాని మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా తిరుమలాపురంలో ఘనంగా గ్రామసభ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.అక్టోబర్ 2 :**మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు మహాత్మా గాంధీ చిత్రపటానికి సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతులకు ప్రయోజనం చేకూర్చడం, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రతిపాదించిన 375 రకాల పనులు మరియు పథకాల గురించి గ్రామ ప్రజలకు సమగ్రంగా వివరించారు. వీటిలో పశువుల షెడ్లు, మామిడి తోటల పెంపకం, ప్రహరీ గోడల నిర్మాణం, కచ్చా డ్రైనేజీలు, వ్యవసాయ కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ పనులు, పశువుల పాకలు, ఇంకుడు గుంతలు, పశువులకు నీటి వసతి కేంద్రాలు, ఎస్సీ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్లు తదితర అభివృద్ధి పనులు ఉన్నాయని తెలిపారు. గ్రామావసరాలను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు రూపొందిస్తామని, గ్రామస్తులు తమ సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, నరసింహారావు, గ్రామ కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, జీపీఓ నక్క భాస్కర్, డాక్టర్ సుప్రియ, ఏఎన్ఎం రాజ్యం, అంగన్‌వాడీ టీచర్ నాగ సీతారత్నం, ఆశా వర్కర్ చాపలమడుగు రాణి, మూడో వార్డు సభ్యుడు బల్లి రామకృష్ణ, నాయకులు మరీదు మధు, లక్ష్మణ్, ఉద్దండయ్య, బెల్లంకొండ ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, చాపలమడుగు దీపిక, గోద ఎల్లమ్మ, నరసమ్మతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఘన నివాళులు



**నల్గొండ జిల్లా /సీకే న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం సాగర్ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు గాంధీజీ దేశానికి అందించిన సేవలను, సత్యం, అహింస, శాంతి మార్గంలో ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డితో పాటు, ఉద్యమ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఎండి.ఇలియాస్ ఖాన్,ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎండి.మగ్దుం పాషా, ఎండి.మాజీద్, పద్మశెట్టి ఉమా,సందేషి అంజన్ రాజు నాగయ్య లావూరి శ్రీనివాస్,గయాస్,భీమ్ల నాయక్,మన్నెం శ్రీనివాస రెడ్డి,వల్లపట్ల వినోద్ బిక్కన్,తిరుపతిరావు,నారబోయిన నాగరాజు,అజ్మీర లింగా నాయక్, సుబ్బా రావు,చిట్టిపోలు వెంకటేశ్వర్లు, ఆయిల్ శ్రీను,ఎక్క మనీదీప్, గోటే కనకయ్య,కంచర్ల దయాకర్ రెడ్డి,దైద వెంకటేష్, షేక్ ఫయాజ్, మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యం, అహింస మార్గంలో గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం - ఎమ్మెల్యే బీఎల్ఆర్



**నల్గొండ జిల్లా /సీకే న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు అనంతరం కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే బీఎల్ఆర్ పేర్కొన్నారు గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొని మహాత్ముడికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## పొద్దుటూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య సర్పంచ్ మాట్లాడుతూ మన దేశానికి గాంధీ గారు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన చూపిన అహింస మార్గంలో శాంతియుత వాతావరణంలో మనమందరం పయనించాలని ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గ్రామ పెద్దలు గ్రామ వార్డు మెంబర్లు అంగన్వాడీ ఆశ కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు



# జాతీయ జనగణనలో ఓబీసీ కులగణన చేపట్టాలి




- ఓబీసీ లకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సామాజిక న్యాయం కల్పించాలి
- అక్టోబర్ 4న శంషాబాద్‌లో నిర్వహించే రాదీజల బహిరంగ సభను విజయవంతం చేయాలి: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 02 :**శంషాబాద్‌లో అక్టోబర్ 4న టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాదీజల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.నేడు గాంధీ భవన్ లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్, తెలంగాణ ఇన్‌చార్జ్, ఛత్తీస్‌గఢ్ మాజీ ఎమ్మెల్యే లెక్రామ్ సాహు, ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, ధనలక్ష్మి, మాజీ ఎంపీపీ శివశంకర్ లతో కలసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి గారు మాట్లాడుతూ ...దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ, వాణిజ్య, రాజకీయ, చట్టసభల్లో సమాన సామాజిక అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా రాదీజలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు పూర్తిస్థాయిలో అందకపోవడం ఆందోళనకరమన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను అభివృద్ధి ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాదీజల వాస్తవ జనాభా ఎంత ఉందో స్పష్టమైన గణాంకాలు అందుబాటులో ఉండటం ద్వారా వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి, అవసరమైన విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాదీజల న్యాయపరమైన, రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధనలో భాగంగా ప్రస్తుతం నిర్వహించనున్న జాతీయ జనగణనలో రాదీజ కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 4న శంషాబాద్‌లో నిర్వహించనున్న ఈ బహిరంగ సభకురాదీజలు,ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్, తెలంగాణ ఇన్‌చార్జ్, ఛత్తీస్‌గఢ్ మాజీ ఎమ్మెల్యే లెక్రామ్ సాహు, ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, ధనలక్ష్మి, మాజీ ఎంపీపీ శివశంకర్ తదితరులు పిలుపునిచ్చారు.

## పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిది: బద్దం సంజీవరెడ్డి

**సీ.కే. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 2:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంఘం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బద్దం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలోని బాధితులకు మొత్తం ఆరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్దం సంజీవరెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. అర్హులైన బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.





